పరకాల రూపురేఖలు మారుస్తా..



ఎమ్మెల్యే చల్లాకు మంగళహారతులు, తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రచారానికి హాజరైన కార్యకర్తలు ప్రజలు, ప్రసంగిస్తున్న చల్లా ధర్మారెడ్డి

- మూడోసారి అవకాశం ఇవ్వండి
- కాంగ్రెస్, బీజేపీకి ఓటమి ఖాయం
- వాడ వాడలా మంగళహారతులు, బోనాలతో స్వాగతం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

పరకాల: పరకాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న తనకు మూడోసారి ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం కల్పిస్తే పరకాల రూపురేఖలు మారుస్తానని పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఏ ఊరు.. ఎక్కడ ఉంటుందో కూడా తెలియకుండా ఎన్నికలప్పుడు మాత్రం ప్రజల మధ్యలోకి అవకాశవాద రాజకీయాల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పరకాల మున్సిపల్ పరిధిలోని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి వార్డుల వారీగా వాడవాడకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు బోనాలు, వీర తిలకం దిద్ది మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం సీఎస్ఐ చర్చివద్ద, మార్కెట్ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ అంటే దళిత గిరిజన వ్యతిరేక పార్టీ అని బీఆర్ఎస్ అంటేనే దళిత గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ అన్నారు. గిరిజనులపై ప్రేమ ఉంటే తండాలను పంచాయితీలుగా కాంగ్రెస్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ 10వేల ఉద్యోగాలు 10 ఏళ్లలో కేసీఆర్ సర్కార్ లక్ష10వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. 30ఏళ్ల క్రితం పరకాల రెవెన్యూ డివిజన్ను తరలిస్తే పట్టించుకునే నాధుడే లేడని, కానీ కేసీఆర్ పరకాల ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని రెండు కొత్త మండలాలతోపాటు మళ్లీ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల ప్రజల చిరకాలవాంఛ 100 పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో పరకాల పట్టణ ప్రజలు మంచినీటి కోసం నానా కష్టాలు పడే వారని, నేడు మిషన్ భగీరథతో అలాంటి కష్టాలు పోయాయని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంగెం మండలం చింతలపల్లి వద్ద 1,350 ఎకరాల్లో ఏర్పాటు చేసిన మెగా కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ ద్వారా లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏఊరో తెలియని రేవూరి, గత ఎన్నికల్లో 5,260 ఓట్లతో డిపాజిట్ రాని బీజేపీ తనను ఓడించడం అసాధ్యమన్నారు. తరలివస్తున్న ప్రజలు, మద్దతుగా నిలుస్తున్న వారిని చూస్తుంటే ఖచ్చితంగా గతంలో కంటే బ్రహ్మాండమైన మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు .కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నిప్పాని హైమావతి పాల్గొన్నారు.



నడికూడ: బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

పరకాల పట్టణ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, పరకాల రాయపర్తి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తిప్పర్తి రఘుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చెలుళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా కౌకొండ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ముక్కెర మొగిళి, ముక్కెర రవి, మాడిశెట్టి శోభన్ బీఆర్ఎస్‌లో చేరారు. నడికూడ మండలం ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన యువచైతన్య యూత్ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

చల్లాకు మద్దతు

పరకాల పట్టణంలోని స్వర్ణకారుల సంఘం నాయకులు, ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ గుమాస్తా సంఘం నాయకులు, మాల సంఘం, మేర కుల సంఘం నాయకులు, పరకాల మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మద్దతు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే యువతకు భవిష్యత్

నడికూడ: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే యువతకు బంగారు భవిష్యత్ అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ప్రవీణ్ కుమార్, కామేంద్రి ప్రభాకర్, మండలంలోని ధర్మారం, కంఠాత్మకూర్, రాయపర్తికి చెందిన వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చందు, జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్మారెడ్డి గెలుపుకోసం దామెరలో ప్రచారం

దామెర: మండల కేంద్రంలో చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ రైతు బంధు మండల కోఆర్డినేటర్ బిల్లా రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందని గడపలేదని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గరిగె కల్పనకృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు గండు రాము, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్, నాయకులు దామెరుప్పు శంకర్, మేరుగు సంతోష్, ఆనందం, క్రిష్ణ, బత్తిని పెద్ద రాజు, సుమన్, సంపత్, శ్రీను, పుట్ట భిక్షపతి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాజశ్యామల యాగం



పూజలు చేస్తున్న పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు

హుజూరాబాద్‌రూరల్: రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి–షాలిని దంపతులు మహా గణాధిపతి, రాజశ్యామల, చండీ సుదర్శన కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌశిక్ రెడ్డి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్ దంపతులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ఎరుకలకు గుర్తింపు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎరుకల కులస్తులకు సరైన గుర్తింపు లభించిందని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు అన్నారు. పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసి ఎరుకల కులస్తులను గుర్తించి హైదరాబాద్ కేంద్రంగా ఎకరం భూమి, రూ. ఐదుకోట్ల నిధులు ఇచ్చి ఎరుకల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించారని, రాష్ట్ర వ్యాప్తంగా పందులపై



మాట్లాడుతున్న లోకిని రాజు

ఆధారపడి జీవిస్తున్న ఎరుకల జాతి ఉద్ధరణ, వారి కుటుంబాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఎరుకల ఎంపవర్‌మెంట్ స్కీమ్ ఏర్పాటు చేసి రూ. 60 కోట్లు కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. హైదరాబాదులోని కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోతాటి రామన్నకు అవకాశం కల్పించడం హర్షణీయమన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు, జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుతాడి తిరుపతి, ఉపాధ్యక్షుడు తిరుపతి మొండయ్య, నాయకులు కుతాటి తిరుపతి, అంగడి రమేశ్, రేవల్లి తిరుపతి, కుతాటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కారం

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి అర్బన్: గ్రామాలు, పట్టణాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పరిష్కరమైనట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బాంబులగడ్డ, సీఆర్‌నగర్‌లలో మాజీ శాసన సభపతి సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి బస్వారాజు సారయ్యలతో కలిసి వెంకటరమణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఆర్‌నగర్, బాంబులగడ్డ ప్రాంతాలు చాలా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ప్రధానంగా తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించుకున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారందరికీ రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

కాసింపల్లిలో ఇంటింటా ప్రచారం

భూపాలపల్లి రూరల్: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కాశీంపల్లి ఎస్సీ కాలనీలో ఆ పార్టీ భూపాలపల్లి ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షుడు మోకిడి అశోక్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. చేసిన అభివృద్ధిని ఆలోచించి ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణరవి, నాయకులు మోకిడి సంపత్, గోగు మల్లయ్య, మోకిడి శ్రీనివాస్, మోకిడి చిన్న సంపత్, చిన్న అశోక్, ఆకునూరు లింగయ్య, రఘుపతి, కోయిల ఆనంద్, మోకిడి పెద్ద తిరుపతి, బొచ్చు రవీందర్, మోకిడి చిన్న సారయ్య, పాన్నాల రాజేందర్, మోకిడి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తా..

మొగుళ్లపల్లి: ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, బస్వరాజు సారయ్యతో కలిసి మొగుళ్లపల్లి మండలంలోని రంగాపూర్, పాత ఇస్సిపేట, ఇస్సిపేట మొగుళ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిక్షణం ప్రజల మధ్యలో ఉన్నాను తప్ప ఏ ఒక్కరోజు అవకాశ రాజకీయాలు చేయలేదన్నారు. నమ్ముకున్న ప్రజలకు అభివృద్ధి పనులు చేసి మళ్లీ ఓట్లు అడుగుతున్నానని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులకు జెండా ఎజెండా లేదని అధికార పార్టీని దూషించడమే పనిగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అమలవుతున్న ఆరు గ్యారంటీల పరిస్థితి ఎలా ఉందో ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రైతులకు మీటర్ల పెడతారని తెలిపారు. కాంగ్రెస్అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తారని ప్రజలు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని పేర్కొన్నారు. ఒక్కసారి ఓటు వేసి ఐదేళ్లు సేవకులుగా పని చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, కత్తి అశోక్‌గౌడ్, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూపాలపల్లి అర్బన్: ప్రచారం నిర్వహిస్తున్న వెంకటరమణారెడ్డి, మధుసూదనాచారి

బీఆర్ఎస్‌తో పల్లెలు అభివృద్ధి

టేకుమట్ల: బీఆర్ఎస్‌తో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపల్లిలో గడపగడపకు బీఆర్ఎస్ పేరుతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని ప్రజలకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి మరొక్కసారి పట్టం కట్టి పల్లెలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాసగాని రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



భూపాపల్లి రూరల్: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రేగొండ: మండలంలోని లింగాల గ్రామంలో సర్పంచ్ మామిడిశెట్టి విజయ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణరెడ్డి గెలుపు కోసం ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండ్ర ప్రియాంక రెడ్డి హాజరై మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వెంకటరమణరెడ్డిని ఓటు వేసి గెలిపించాలన్నారు. వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, జిల్లా సీనియర్ నాయకులు ఉమేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు కోసరి శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



రేగొండ: ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర ప్రియాంకరెడ్డి

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



చిట్యాల: చల్లగరిగలో ఓటు అడుగుతున్న కీర్తిరెడ్డి



భూపాలపల్లి రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

చిట్యాల: రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని ముచినిపర్తి, చల్లగరిగ, జూకల్, తిర్మలాపూర్ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకునే బాధ్యత బీజేపీదే అన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధర రూ.3100 చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామని తెలిపారు. ఉజ్వల యోజన పథకం కింద సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇంట్లో ఉన్న వృద్ధులకు ఇద్దరికి పింఛన్లు అందజేస్తామని తెలిపారు. మీ ఆడబిడ్డగా ఓటు అడుగుతున్నానని పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి, చెక్క నర్సయ్య, కామిడి నారాయణరెడ్డి, బావు బుగులయ్య, మాచర్ల రఘు, వనక్క, గజనాల రవీందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి గెలుపు కోరుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దొంగలరాజేందర్ ఆధ్వర్యంలో17 వ వార్డు సుభాస్‌కాలనీలో, 28వ వార్డు మిలినీయం క్వార్టర్స్‌లలో కరివేద మనోహర్ అధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, సుధాకర్, మండల రఘునాథ్‌రెడ్డి, దొంగల కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఒక సారి కమలం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని రెడ్డి కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రేగొండ: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పానగండ్ల, మడతపల్లి, జోగయ్యపల్లి, కోడవటంచ గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్‌రూరల్: ప్రజలు మార్పు కోరుకుంటున్నారని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం హుస్నాబాద్ ఎలా ఉందో ప్రస్తుతం అలాగే ఉందని అన్నారు. వానొస్తే ప్రధాన రోడ్డులోని దుకాణాలకు వరద నీరు వస్తోందని వాపోయారు. అసమర్థ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచనే లేదని ఆరోపించారు. గజ్వేల్, సిద్దిపేటలో అభివృద్ధి జరిగినట్లు హుస్నాబాద్‌లో ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉదయం పట్టణంలోని ముదిరాజ్, హమాలీ సంఘం నాయకులతో మాట్లాడి మద్దతు ఇవ్వాలని కోరారు. పొన్నం ప్రభాకర్‌కు మద్దతుగా తీన్మార్ మల్లన్న ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ నాయకుడు కేడం లింగమూర్తి, కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, నాయకులు వల్లంపు రాజు, మంజులారెడ్డి, బంక చందు తదితరులు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి: మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు

ఎల్కతుర్తి: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని ప్రజలు చూస్తున్నారని పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని దామెర, చింతలపల్లి, శాంతినగర్, ఎల్కతుర్తి మండలంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హుస్నాబాద్‌ను సెంటిమెంట్‌గా భావిస్తాడు గానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి మాత్రం చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పొన్నం ప్రభాకర్ పోరాటం చేశారని కొనియాడారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని విమర్శించారు. గౌరవెల్లి భూనిర్వాసితులు పరిహారం కోసం న్యాయ పోరాటం చేస్తే వారిని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ జైలులో పెట్టించారని ఆరోపించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి రాములు, రాజేశ్వర్‌రావు, రవీందర్‌రెడ్డి, సంతాజీ, శ్రీకాంత్, సుమన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో ప్రచారం చేస్తున్న పొన్నం

బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే హక్కులేదు

- కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్

హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట/సైదాపూర్/ఇల్లందకుంట: ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విస్మరించిన బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే నైతక హక్కులేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని కాంగ్రెస్ నా యకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తమ్మేటి సమ్మిరెడ్డి ఇంటి ఆవరణలో మండలంలోని వావి లాల, జగ్గయ్యపల్లి, వంతడుపుల, జమ్మికుంట పట్టణానికి చెందిన 150 మందిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే, ఎవరికి ఓటు వేసిన ప్రజలకు మేలు జరగదన్నారు. సైదాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై నాయకులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. పదేండ్లలో ఎమ్మెల్యే సతీశ్ కుమార్ గ్రామాల్లో పైసా పని చేయలేదని, మౌలిక వసతులు కల్పించలేదని, డీసీసీ అధికార ప్రతినిధి మ్యాకల రవీందర్, సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రణవ్ అన్నారు. ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేళ్లగా బీఆర్ఎస్ ప్రజలను మభ్యపెడుతూ వస్తుందన్నారు. హుజూరాబాద్‌రూరల్ మండలం సింగాపూర్ గ్రామంలో ప్రణవ్ సమక్షంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి మహేందర్‌గౌడ్, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు గుడ్డేలుగుల ప్రదీప్ కాంగ్రెస్‌లో చేరారు. ప్రణవ్ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ప్రణవ్

బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించాలి

ధర్మసాగర్: రాబోవు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని జన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు భరత్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ బీజేపీకి సపోర్ట్ చేస్తూ, వంగపల్లి శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీకి సపోర్ట్ చేస్తూ ఉద్యమాల పేరుతో వందల కోట్లు పోగేసుకుంటూ జాతి ఆత్మ గౌరవాన్ని ఆయా పార్టీలకు తాకట్టు పెట్టడం సరైంది కాదని హితువు పలికారు. వారికి ఆ పార్టీల విధివిధానాలు సిద్ధాంతాలు నచ్చితే ఉద్యమాన్ని వదిలేసి ఆ పార్టీల కండువాను కప్పుకోవాలని తెలిపారు.

హోంగార్డుకు సన్మానం

పరకాల: 20 సంవత్సరాలుగా రన్నింగ్, వాకింగ్‌తో ఎంతో మంది యువతకు, స్థానిక ప్రజలకు స్ఫూర్తినిస్తున్నందుకు హోంగార్డు కట్కూరి కుమార్‌ను పరకాల టైగర్ వాకర్స్ క్లబ్ నిర్వహకులు ఆదివారం సన్మానించారు.